| Article Date | Headline / Summary | Publication |
|---|---|---|
| 12 Jun 2026 | Preventive care is very crucial in health insurance | Sakshi (Telugu) |

# హెల్త్ ఇన్సూరెన్స్‌లో అత్యంత కీలకం ప్రివెంటివ్ హెల్త్‌కేర్

**బజాజ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కమర్షియల్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ అమర్నాథ్ సక్సేనా**

**సాక్షి, అమరావతి:** దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో ఆరోగ్య బీమా పాలసీల్లో ప్రివెంటివ్ హెల్త్‌కేర్ ప్రయోజనాలకు ప్రాధాన్యత పెరుగుతోందని బజాజ్ జనరల్ ఇన్స్యూరెన్స్ లిమిటెడ్ కమర్షియల్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ అమర్నాథ్ సక్సేనా తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స పొందడం మాత్రమే కాకుండా, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక బీమా సంస్థలు హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రివెంటివ్ కేర్ కవరేజ్ ప్రయోజనాలను అందించే పాలసీలను ప్రవేశపెడుతూ, పాలసీదారులను ఆరోగ్య పరిరక్షణ వైపు ప్రోత్సహిస్తున్నాయని వెల్లడించారు. ప్రివెంటివ్ కేర్‌లో రక్తపోటు, కొలెస్ట్రాల్ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్‌లు, టీకాలు, పోషకాహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యంపై వెల్‌నెస్ కౌన్సెలింగ్ వంటి సేవలు ఉంటాయని, వీటి ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని వివరించారు.



ప్రివెంటివ్ హెల్త్‌కేర్ వల్ల మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలను సమర్థంగా ఎదుర్కోవచ్చని ఆయన స్పష్టంచేశారు. అయితే ప్రివెంటివ్ కేర్ ప్రయోజనాలు ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ఎంచుకునే ముందు పాలసీ నిబంధనలను పూర్తిగా పరిశీలించి, తమకు, కుటుంబానికి సరైన రక్షణ కల్పించే ప్లాన్‌ను ఎంచుకోవాలని అమర్నాథ్ సక్సేనా సూచించారు.